## **Staff addressing the students**



















## Press Cover




**గణపవరం: మహిళల సాధికారతకు కృషిచేసిన సావిత్రి బాయి**

స్త్రీ విద్యకు పాఠశాలలను ఏర్పాటు చేసి మహిళా సాధికారతకు కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.నిర్మల కుమారి అన్నారు. శుక్రవారం గణపవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. సావిత్రి బాయి జీవిత విశేషాలు తెలుసుకొని విద్యార్థులు స్ఫూర్తి పొందాలన్నారు. వైస్ ప్రిన్సిపల్ మధురాజు, ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ చైతన్య పాల్గొన్నారు.

04:10 pm,3rd Jan 2025

0 0 0

**విశాలాంధ్ర**

**గణపవరం:** గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం కళాశాల మహిళా సాధికారిత విభాగం, ఎన్. ఎస్. ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో భారత మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే గొప్ప సంఘ సంస్కర్త అనీ, స్త్రీ విద్య కోసం పాఠశాలలు స్థాపించి మహిళా సాధికారతకు కృషి



చేశారనీ, సంస్కరణకు మొదటి అడుగు వేసిన ఇటువంటి మహనీయుల జీవిత విశేషాలను తెలుసుకుని విద్యార్థులు స్ఫూర్తిని పొందాలని అన్నారు. కార్యక్రమంలో సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి మధురాజు, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ సి. హెచ్. చైతన్య, మహిళా సాధికారిత విభాగం కన్వీనర్ డాక్టర్ కె. స్వరూప రాణి, ఎన్. ఎస్. ఎస్ యూనిట్ -1 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి. వెంకటరమణ,అధ్యాపకులు డాక్టర్ టి. అక్కిరాజు, ఎన్. వి. ఎన్. బి. శ్రీనివాస రావు, పి. భాస్కర్ రావు, డాక్టర్ షేక్ పర్వీన్, షేక్ మొయిన్ అన్సారీ, బి. రాణిదుర్గ , ఎస్. వెంకన్న బాబు 80 మంది విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

Date: 04/01/2025, Edition: 100(West Godavari), Page: 3
Source : https://epaper.visalaandhra.com/